JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 334 23 గురువారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులు లాఠీ

జనసైన్యం బ్యూరో

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల నాయకుల చర్యలతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన నిరసనల నేపథ్యంలో రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ కరీంనగర్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా జ్యోతినగర్ లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ బండి సంజయ్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కరీంనగర్ ఎంపీ కార్యాలయం గేటు వద్దకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అడ్డుకునేందుకు అప్పటికే పోలీసులు మోహరించగా, ఆఫీసు గేట్ క్లోజ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు గేట్ వద్దకు చేరుకున్న క్రమంలో ఎంపీ కార్యాలయంలో ఉన్న బీజేపీ నాయకులు ఎదురు దాడికి దిగారు. కర్రలు, కుర్చీలను ఉపయోగించడంతో పాటు చెప్పులు కూడా తీసి చూపించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం ప్రదర్శించడంతో ఇరు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై పోలీసులు స్వల్ప లాఠీ చార్జ్ చేశారు.

గాంధీ విగ్రహం వద్ద నిరసన అనంతరం ఎంపీ కార్యాలయం ముట్టడికి బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోర్టు చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సుడా మాజీ చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ ఇంఛార్జ్ వెలిచాల రాజేందర్ రావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో వైపున ఎంపీ కార్యాలయం వద్ద లోకసభకన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతో అమితుమీకి సిద్ధమని స్పష్టం చేశారు. కాక్రోచ్ జనతా పార్టీతో పోటీ పడుతున్నారని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హుందాతనంగా వ్యవహరించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తాము కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.








## కరీంనగర్ నడి బొడ్డున మరో దొపిడి

కరీంనగర్ క్రైం జనసైన్యం

కరీంనగర్ నడి బొడ్డున మరో దొపిడి జరిగింది. అగంతకులు ఓ ఇంట్లోకి చొరబడి భారీగా నగలు, నగదు దోచుకెళ్లిన ఘటన సంచలనంగా మారింది. కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ నగర్ లో నివాసం ఉంటున్న అజ్మత్ అలీ అనే వృద్ధుడి ఇంట్లోకి చొరబడిన అగంతకులు మారణాయుధాలతో బెదిరించి 66 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.21 లక్షల నగదు దోచుకెళ్లారు. మంగళవారం అర్థరాత్రి 12.30 గంటల ప్రాంతంలో దాదాపు ఎనిమిది మంది అగంతకులు మాస్కులు, క్లౌజులు ధరించి అజ్మత్ అలీ ఇంట్లో దోపిడీకి పాల్పడ్డారు. అర్థరాత్రి ఇంటి సందులోని లైట్ ఆఫ్ చేసి ఇంట్లోకి వెల్తున్న క్రమంలో ఆయన నోటిని మూసి వేసి ఇంట్లోని ముగ్గురు మహిళల నోట్లో గుడ్డలు నొక్కి తుపాకులతో బెదిరించారు. ఈ క్రమంలో అజ్మత్ అలీపై దాడికి పాల్పడినట్టుగా బాధితులు చెప్తున్నారు. ఘటనా స్థలంలో వద్ద ఓ తుపాకి పడేసి వెళ్లడంతో దానిని పరిశీలించగా అది టాయ్ పిస్తోల్ గా గుర్తించినట్టు సమాచారం. అర్థరాత్రి దోపిడీకి పాల్పడేందుకు వచ్చిన వారంతా కూడా హిందీలో మాట్లాడినట్టుగా చెప్తున్నారు. దోపిడీ జరిగిన విధానాన్ని బట్టి గమనిస్తే మాత్రం అజ్మత్ అలీ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలపై పరిపూర్ణమైన అవగాహన చేసుకున్నట్టుగా స్పష్టం అవుతోంది. అజ్మత్ అలీ రోజూ ఇంటి సందులో లైట్ ఆప్ చేసి ఇంట్లోకి వెళ్తుంటారు. ఇదే విషయంపై అవగాహన ఉన్న అగంతకులు ఇంటి సందులో దాక్కుని అతన్ని బెదిరించి దోపిడీకి పాల్పడినట్టుగా స్పష్టం అవుతోంది. సమాచారం అందుకున్న వెంటనే కరీంనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే దోపిడీ అనంతరం అగంతకులు అజ్మత్ అలీ ఇంట్లో అద్దెకు ఉండే వారి రెండు బైకులు కూడా చోరీ చేసుకుని బైపాస్ రోడ్మీదుగా పరార్ అయ్యారని సీసీ ఫుటేజీ అధారంగా గుర్తించారు పోలీసులు. దీనిని బట్టి దోపిడీ ముఠా అజ్మత్ అలీ ఇంటికి ఎలా చేరుకుందోనన్న విషయంపై స్పష్టత రావల్సి ఉంది. ఎద్దైనీ వాహనంలో వచ్చి అజ్మత్ అలీ ఇంటి సమీపంలో దిగి వాహనాన్ని కరీంనగర్ శివార్లలోకి పంపించారా లేక నడుచుకుంటూ వచ్చారా అన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

అజ్మత్ అలీకి కరీంనగర్ లో వివిధ ప్రాంతాల్లో స్థిరాస్తులు ఉండడంతో పాటు ఆయన నివాసం ఉంటున్న భగత్ నగర్ లో కూడా కాంప్లెక్సులు ఉన్నాయి. తాను నివసిస్తున్న చోటే కూతుళ్లకు కూడా ఆస్తులు పంచి ఇచ్చినట్టుగా తెలుస్తోంది.

ఆయన కొడుకులు కరీంనగర్ లోనే వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అయితే అతని ఓ అల్లుడు కరీంనగర్ లోనే కొంతకాలం క్లాత్ స్టోర్స్ ఏర్పాటు చేసుకుని జీవించే వాడని ఇటీవలే కుటుంబ సభ్యులకు చెప్పా పెట్టకుండా వెళ్లిపోయాడని తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్ లోని మీరట్ నివాసి అయిన ఆయన బంధువుల్లో ఒకరికి నేర చరిత్ర ఉన్నట్టుగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. దోపిడీకి పాల్పడిన ముఠాలో ఉన్న వారంతా కూడా హిందీలో మాట్లాడడం...










అజ్మత్ అలీ అల్లుడిది కూడా మీరట్ కావడంతో ఆ ప్రాంతం నుండి ఇక్కడకు దోపిడీ చేసేందుకు ప్రత్యేక ముఠాను ఏమైనా పంపించారా లేక నిజంగానే దోపిడీ ముఠానే ఆయన ఇంట్లోకి చొరబడిందా అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు . అంతే కాకుండా ఆయన నివాసం ఉంటున్న భవనంలోని సందుపై కూడా అవగాహన ఉండడమేంటన్నదే మిస్టరీగా మారింది. ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని, ఇంట్లో వృద్ధుడైన అజ్మత్ అలీ, ఆయన భార్య, ఇద్దరు కూతుర్లు నివాసం ఉంటున్నారన్న విషయం తెలిసిన వారే ఈ దోపిడీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు.

ఇకపోతే కరీంనగర్ పోలీసులు సాంకేతికతను కూడా అందిపుచ్చుకుని దోపిడీ ముఠాను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. అజ్మత్ అలీ ఇంట్లో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తో పాటు ఇతర బృందాలు ఆదారలు సేకరించే పనిలో నిమగ్నం కాగా సీసీ ఫుటేజీ, మొబైల్ ట్రాకింగ్ తో పాటు ఇతరాత్ర టెక్నికల్ ఆధారాలు సేకరించేందుకు సైబర్ వింగ్ టీమ్ కూడా ఆరా తీస్తోంది.










శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# లీకేజీ కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



జనసైన్యం సిటి

హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ,ఇతర ఎంపీలు ముఖ్య నేతల అరెస్టులకు నిరసనగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహా ధర్నా ..
జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల పై లాఠీచార్జి ని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమం లో నిరంకుశత్వంగా వ్యవహరిస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండింస్తు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా..
నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలి.నీట్ అంశంపై పార్లమెంట్లో చర్చ జరగాలీ .నీట్ పేపర్ లీక్ పై హోంమంత్రి సమాధానం చెప్పాలి.నీట్ పేపర్ లీక్ తో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్రేషియా ఇవ్వాలి.ఢిల్లీలో విద్యార్థుల లాఠీచార్జి హింసపై విచారణ జరిపించాలని ఫ్లకార్డులతో నిరసన .ధర్నా లో పాల్గొన్న అన్ని మండలాల అధ్యక్షులు ,సర్పంచ్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు .మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...
దేశంలో జరుగుతున్న అనేక పరిణామాల్లో ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్న పార్టీ గా విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ప్రియాంక గాంధీ, ఎంపీలు ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని చేసిన శాంతియుత నిరసన గా నిరంకుశత్వంగా వ్యవహరిస్తూ అరెస్ట్ చేశారు.మొన్న జరిగిన విద్యార్థుల నిరసన ప్రజాస్వామ్యంలో స్వతంత్ర ఉద్యమాన్ని , సత్యాగ్రహాన్ని తలపించింది .శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు తిరగబడకుండా పోలీసులు కొడుతుంటే ఇంకా కొట్టండి అని గాంధేయవాది గా నిరసన తెలిపారు .అనేక మంది విద్యార్థులకు గాయాలయ్యాయి..విద్యార్థుల లాఠీచార్జ పై కనీసం హోంమంత్రి సంఘీభావం తెలపలేదు..ఇప్పటికే ఛాత్రోంకి గుంజ్ పేరుతో దేశ వ్యాప్తంగా విద్యార్థులతో రాహుల్ గాంధీ విద్యా వ్యవస్థ పై మాట్లాడుతు విద్యార్థుల గొంతు వినిపిస్తున్నారు .నరేంద్ర మోడీ ఇంటి ముందు శాంతియుత నిరసన చేస్తే అక్రమ అరెస్టులు చేశారు .. దానిపై నరేంద్ర మోడీ ఇంత వరకు మాట్లాడలేదు
స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీ గా ప్రజాస్వామ్యానికి రక్ష కాంగ్రెస్ పార్టీ లాఠీచార్జి కి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి గాయపడిన వారికి మంచి వైద్యం అందించాలి .నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి .లీకేజీ కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి .. ధర్మేంద్ర ప్రధాన్ ను మోదీ ఎందుకు కాపాడుతున్నారు .నీట్ పేపర్ లీకేజీ పై పార్లమెంట్ లో చర్చించాలి .దేవుడి పేరు మీద ఓట్లు అడిగే బీజేపీ అయోధ్య లో పైసలు గల్లంతు చేశారు.. దోపిడి చేశారు వాళ్ళను అయోధ్య లో ముందే గ్రహించి అక్కడ బీజేపీ ని కూడా గెలిపించలేదు ..తెలంగాణ ఏర్పాటు పట్ల వివక్ష పూరితంగా మాట్లాడుతున్నారు .అంబేద్కర్ సాక్షిగా డిమాండ్ చేస్తున్న లాఠీచార్జి పై స్పందించాలి ... నీట్ పై చర్చించాలి
రాహుల్ గాంధీ మల్లికార్జున్ ఖర్గే ప్రియాంక గాంధీ వంద మంది ఎంపీలు ధర్నా చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టులు చేశారు దానిని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది ...

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలి

జనసైన్యం సిటి

ఢిల్లీలో యువత, విద్యార్థులపై లాఠీచార్జి, బాష్పవాయులు ఉపయోగించి బలప్రయోగం చేయడాన్ని ఖండిస్తూ, నీట్ – యు.జి మరియు యు.జి.సి – నెట్ వంటి పరీక్షలలో ప్రశ్నపత్రాల లీకేజీలు, మూల్యాంకన వివాదాలు సహా అనేక తీవ్రమైన అక్రమాల నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (N T A)ని రద్దు చేయాలని రంజిత్, యుగంధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలోజు రంజిత్, బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ పాలనలో విద్యాశాఖ వ్యవస్థ పూర్తిగా బలహీనపడిందని, ధర్మేంద్ర ప్రధాన్ అవినీతి వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అసమర్థంగా, పనికిరానిదిగా మారి విద్యార్థులు పట్ల శాపంగా మారిందని దుయ్యబట్టారు.
“కుంభకోణాలు” జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, లక్షలాది మంది విద్యార్థుల ఏళ్ల తరబడి కఠోర శ్రమకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ దృష్టిలో ఏమాత్రం విలువ లేదని పేర్కొన్నారు. తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ తోపాటు ఎన్.టి.ఏ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఢిల్లీలో యువత, విద్యార్థుల నిరసనలపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని, బాష్పవాయువు ప్రయోగాన్నిఏ.ఐ.వై.ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, నీట్ పేపర్ లీకేజీలు, నిరుద్యోగం తదితర విద్యా వ్యవస్థ సంక్షోభాలపై విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు చేపట్టిన శాంతియుత నిరసనలను అణచివేయడం



దుర్మార్గమని, మోదీ ప్రభుత్వం నియంతృత్వం ఇలాగె కొనసాగిస్తూ యువత, విద్యార్థులు తిరుగుబాటు తప్పదని రంజిత్,యుగేందర్ హెచ్చరించారు.

# ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



జనసైన్యం సిటి

నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న వారిపట్ల బీజేపీ ప్రభుత్వం దీక్ష భగ్నం మరియు పార్లమెంటు ముట్టడి సందర్భంగా లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన విద్యాసంస్థల బంద్ చేపడుతున్నట్లు USFI రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి మాదం తిరుపతి లు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యార్థి యువతల పట్ల లాటి చారి చేసిందని దీన్ని అన్ని వర్గాల వరకు ఖండించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్ర విద్యా శాఖ మంత్రిని తక్షణమే మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు 30 రోజులుగా దీక్షలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలవకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే విద్యాశాఖ మంత్రిని తొలగించాలని అదేవిధంగా ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాఠీచార్జిలో అసాంఘిక శక్తులు చేరబడి లాఠీచారి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీట్ పేపర్ లీకేజ్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని దీక్ష చేస్తున్న వారి దీక్ష వద్దకు వెళ్లి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు 24న జరిగే రాష్ట్ర బంద్ లో అన్ని వర్గాల వారు పాల్గొని మద్దతు ఇవ్వాలని రాష్ట్ర కమిటీగా వారి పిలుపునిస్తుంది.

# మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి మరియు కాంగ్రెస్ నాయకుల పై కరీంనగర్ సీపీకి బీజేపీ



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారి స్థానిక కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడికి యత్నించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు,బీజేపీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి,50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం ప్రకాష్, కో–ఆప్షన్ సభ్యులు,బీజేపీ నాయకులు కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈరోజు మధ్యాహ్నం 12:15 గంటల సమయంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారితో పాటు సుమారు 50 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలోకి అక్రమంగా చొరబడ్డారు.కార్యాలయ సిబ్బందిపై దాడికి యత్నించడంతో పాటు, వారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు గురిచేశారు. విధి నిర్వహణలో ఉన్న కార్యాలయ సిబ్బందికి ప్రాణహాని కలిగించేలా ప్రవర్తించారు.ఈ ఘటన జరుగుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులను సైతం అడ్డుకుని, వారి విధులకు ఆటంకం కలిగించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ఎంపీ కార్యాలయంలోకి చొరబడి సిబ్బందిపై దాడికి యత్నించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహా ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఈ ఫిర్యాదును స్వీకరించింది.

## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం చింతగుంట లోని తెలంగాణ చౌక్ లో కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వినోద్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 14 డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ గడ్డి ప్రదీప్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తూ అభివృద్ధి బాటలో నడిపించిన వినోద్ కుమార్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆశించారు. కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి దీటుగా కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారితో కలిసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కేసీఆర్ గారికి వెన్నంటు నిలిచిన నాయకుడు వినోద్ కుమార్ గారిని భారత దేశంలోని పార్లమెంటులో ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు బాసటగా నిలిచిన నాయకుడు వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 4జాతీయ రహదారులు తీసుకువచ్చి నారు. వినోద్ అన్నగారికి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు రావాలని మనసారా దేవుని ప్రార్థిస్తూ వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో బి పార్టీ నాయకులు చాంద్ పాషా కమల్ గౌడ్ నరేందర్ స్వప్న వరలక్ష్మీ సుజాత రాజు పరశు రాములు కళ్యాణ్ సంపత్ వెంకీ జాంగిరు షకీల్ సాయి రవీందర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి అభినందనలు తెలిపిన సర్పంచ్ ఎలుక అంజనేయులు



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బొంగాని రాజు–మంజుల కూతురు బొంగాని చరిష్మా విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో గర్వకారణం. ఆమె కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఇది గొప్ప ఫలితం ఈ విజయం ఒక్క విద్యార్థినిదే కాదు, మన గ్రామం మొత్తం సాధించిన విజయంగా భావిస్తున్నాం. ఈ సందర్భంగా ఆమెకు నా హృదయపూర్వక అభినందనలు .తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మన గ్రామంలోని ప్రతి విద్యార్థి ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి. గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజల తరఫున ఆమెకు అన్ని విధాలా శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డుసభ్యులు బోయిని శంకరయ్య, బావండ్ల ప్రవీణ్, కొర్రి వంశీ, కనపర్తి చంద్రశేఖర్,కుంభం అశోక్, బోయిని సతీష్,మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు బిరం మహేశ్వరి నాయకులు బొంగాని రమేష్, గొల్లపెల్లి మల్లేశం,గోనెల రాజు, స్వామి గోలి సంపత్ రెడ్డి, చింతల శ్రీనివాస్ బోయిని శ్రీనివాస్ బోదాసు ప్రవీణ్, అంగన్వాడీ టీచర్స్ ల్యాగల స్వరూప నల్లాల రజిత తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## కొడిమ్యాలలో బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



కొడిమ్యాల జన సైన్యం న్యూస్.

కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా "లాంగ్ లివ్ వినోద్ అన్న" అంటూ నినాదాలు చేశారు. అనంతరం పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధికి విశేష కృషి చేసిన మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తూరి స్వామి, రైతుబంధు మాజీ అధ్యక్షుడు అంకం రాజేశం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గడ్డం చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బైరి వెంకటి, నాయకులు దోమకొండ నరసయ్య, నేరెళ్ల రాజయ్య, మొగిలిపాలెం శ్రీనివాస్, చెల్లా లక్ష్మణ్, సుంకే నరేష్, మోహన్, ఇంతియాజ్, ఈసంపల్లి రమేష్, మార్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ వరదలో కొట్టుకుపోతున్న రేడియో ప్రసారాలు

### (23 జూలై "జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవం" సందర్భంగా)

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి



23 జూలై 1927 రోజున తొలిసారి భారత దేశవ్యాప్తంగా "ఆల్ ఇండియా రేడియో" ప్రసారాలు ప్రారంభం అయ్యాయి. ఈ చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏట 23 జూలై రోజున "జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవం (నేషనల్ బ్రాడకాస్టింగ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. రేడియో ప్రసారాలతో మానవాళికి జరిగిన ప్రయోజనాలు, బ్రాడ్‌కాస్టింగ్ రంగాన్ని సుసంపన్నం చేసిన శాస్త్రవేత్తలను గుర్తు చేసుకోవడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణలకు గొంతుకలుగా రేడియోలు, టీవీలు, ఆన్‌లైన్ మీడియాలు బహుళ ప్రయోజనాలను కల్పిస్తున్నాయి. బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థలో టెక్నీషియన్లు, బ్రాడ్‌కాస్టర్లు, ఆర్టిస్టులు, శ్రోతలు సమన్వయంతో పని చేస్తేనే ప్రజలు మెచ్చే ప్రసారాలు సుసాధ్యం అవుతాయని గమనించాలి.

**భారత జాతీయ బ్రాడ్‌కాస్టింగ్ ఘన చరిత్ర:**

1927లో ఏర్పడిన ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కొన్ని ఏండ్లు సేవలు అందించినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో 1930లో మూసి వేయబడింది. తర్వాత ఈ సంస్థను భారత ప్రభుత్వం తీసుకొని తొలుత రేడియో ప్రసారాలను చేయడం, దేశ నలుమూల నుంచి ప్రజలు రేడియో ప్రసారాలను వింటూ పలు అంశాల్లో అవగాహన పెంచుకోవడం జరిగిందని మన అనుభవం స్పష్టం చేస్తున్నది. అందరికీ అందుబాటులో ఉన్న సరళ, చవకైన ఎలక్ట్రానిక్ ఉపకరణంగా రేడియోకు మానవాళి మనసుల్లో సుస్థిర స్థానం కలిగి ఉన్నది. రేడియో ప్రసారాల్లో వ్యవసాయం, విద్య వితరణ, వినోదం పంచడం, సంగీతం వినిపించడం, అవగాహన కార్యక్రమాలు, వాతావరణ ముందస్తు హెచ్చరికలు లాంటి అనేక అంశాలను సామాన్య ప్రజలకు అందుతున్నాయి. నేటి డిజిటల్ యుగంలో ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు సహితం ఎఫ్ఎం రేడియో ప్రసారాలు, ఇంట్లో 24 గంటలు టీవీ ప్రసారాలు, ఆన్‌లైన్ మీడియా సునామీలో ఏఐ యుగపు యువత కొట్టుకుపోతున్నది. మానవ జాతి విషయ పరిజ్ఞానాన్ని కల్పించడంలో నేటి బ్రాడ్‌కాస్టింగ్ ప్రసారాలు విజయవంతం కావడమే కాదు ఆ ప్రసారాలను చూడడం ఒక దురలవాటుగా కూడా మారడం విచారకరం.

**రేడియోకు పూర్వ వైభవం వస్తుందా !**

నూతన టెక్నాలజీ అవతరణ, మీడియా విప్లవాలు పలు సవాళ్లను, అవకాశాలను కల్పిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో యువత కోరికలకు అనుగుణంగా రేడియో ప్రసారాలను చేయడం జరుగుతోంది. సామాజిక బాధ్యతగా దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రేడియో జర్నలిజమ్‌లో నైతికత పాటించడం కనీస అవసరంగా మారింది. వాతావరణ ప్రతికూల మార్పులు హెచ్చరిస్తున్న వేళ బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థలు నడుం బిగించి ముందుకు సాగడం అనివార్యం అయ్యింది. నేటి డిజిటల్ వేదికల వరదల్లో రేడియో ప్రసారాల ఆదరణ కొట్టుకుపోతున్నది.

రానున్న రోజుల్లో భారత్‌లో బ్రాడ్‌కాస్టింగ్ రంగం మళ్లీ పూర్వ వైభవాన్ని పొందాలని, రేడియో మళ్లీ మన ఆత్మీయ నేస్తం కావాలని కోరుకుందాం. రేడియో ప్రసారాలను నిత్యం వింటూ విద్యావంతులు అవుతూ ముందుకు సాగుదాం.

## అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు ఉంటేనే ప్రైవేట్ ఆసుపత్రులకు ఫైర్ ఎన్వోసి అనుమతి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగర పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యాసాంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు (Fire Safety Norms) ఉంటేనే 'ఫైర్ NOCµ (No Objection Certificate) మంజూరు లేదా నవీకరణ (Renewal) చేయాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రంగా డిమాండ్ చేశారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ (N B C) మరియు తెలంగాణ అగ్నిమాపక చట్టం ప్రకారం అవసరమైన ఫైర్ స్ప్రింక్లర్లు, అలారాలు, అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకులు, వెడల్పాటి అత్యవసర ద్వారాలు ఉన్న భవనాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి గారికి కలిసి వినతిపత్రం అందజేసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి – ప్రైవేట్ సంస్థల్లో భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫైర్ నిబంధనలకు లోబడి ఉంటేనే రెన్యూవల్స్ మరియు కొత్త అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరంలో వెలిసిన అనేక ప్రైవేట్ ఆసుపత్రులు, పాఠశాలలు మరియు కళాశాలలు కనీస అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేశాయని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇరుకైన భవనాల్లో, అత్యవసర ద్వారాలు (Emergency Exits) కూడా లేకుండానే వ్యాపారాత్మకంగా పెద్ద ఎత్తున కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి భవనాల్లో వైద్యం కోసం వచ్చే పసిపిల్లలు, రోగుల ప్రాణాలకు మరియు చదువుకునే వేలాది మంది విద్యార్థుల జీవితాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందన్నారు. గతంలో నిబంధనలను సరిగ్గా పరిశీలించకుండానే కొన్ని సంస్థలకు 'ఫైర్ చీూజ'లు మంజూరు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం ఈ సర్టిఫికెట్ల రెన్యూవల్ ప్రక్రియ జరుగుతున్న తరుణంలో భవనాలను అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. భద్రతా ప్రమాణాలు లేని భవనాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ చీూజ మంజూరు చేయకూడదు. నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులు, విద్యాసంస్థలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోకుండా ముందస్తుగా అడ్డుకోవాల్సిన బాధ్యత అగ్నిమాపక శాఖపై ఎంతైనా ఉంది. అధికారి ఇచ్చిన హామీ మేరకు నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతులు మంజూరు చేస్తే ప్రజల ప్రాణాలను కాపాడటం కోసం 'అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' పార్టీ ఆధ్వర్యంలో బాధితులు మరియు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతాం" అని హెచ్చరించారు.

# జన జీవన ప్రయాణం..



జన
జీవన ప్రయాణం..
నదీ జలాల ప్రవాహమే
నది సకల జలచరాల నెలవు
సమాజం జన సమ్మిళిత ఆదరువు !
జీవకోటి గొంతు తడిపేది జీవనది..
పర హితమైనదే అసలైన జీవన నిధి
సత్యధర్మాల పల్లాల వైపు కదలాలి..
జ(ల)న ప్రవాహం పరుగులెత్తాలి !
నదిలోని సుడిగుండాలు..
భవసాగరంలో కష్టనష్టాల లోతులు
నదీ ప్రవాహ పరుగు వేగవంతం
ఎత్తుపల్లాల మయం జీవన ప్రయాణం !
నదీ జలాలు బిందు రాసులు..
ప్రాణికోటికి అవే ఆదరువులు
జీవనదులు ఎండిపోతే..
జీవకోటి కడుపులు మాడు !
నదీ స్వచ్ఛ జలాల పరుగులే..
మానవ జీవన విలువల ప్రస్థానాలు
నది లక్ష్యం సముద్రం చేరడమే..
మనిషి గమ్యం ముక్తిని కోరడమే !

మధుపాళీ

## ఈనెల 24న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



**జనసైన్యం సిటి**

నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న వారిపట్ల బీజేపీ ప్రభుత్వం దీక్ష భగ్నం మరియు పార్లమెంటు ముట్టడి సందర్భంగా లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన విద్యాసంస్థల బంద్ చేపడుతున్నట్లు USFI జిల్లా కార్యదర్శి సంద గణేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విద్యార్థి యువతల పట్ల లాటి చారి చేసిందని దీన్ని అన్ని వర్గాల వరకు ఖండించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్ర విద్యా శాఖ మంత్రిని తక్షణమే మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు 30 రోజులుగా దీక్షలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలవకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే విద్యాశాఖ మంత్రిని తొలగించాలని అదేవిధంగా ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాఠీచార్జిలో అసాంఘిక శక్తులు చేరబడి లాఠీచారి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నీట్ పేపర్ లీకేజ్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని దీక్ష చేస్తున్న వారి దీక్ష వద్దకు వెళ్లి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు 24న జరిగే రాష్ట్ర బంద్ లో అన్ని వర్గాల వారు పాల్గొని మద్దతు ఇవ్వాలని రాష్ట్ర కమిటీగా వారి పిలుపునిస్తుంది.

## వినోద్‌కుమార్ జన్మదిన వేడుకల్లో సర్పంచుల జాడేది!



శంకరపట్నం: (జన సైన్యం )

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలను శంకరపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వినోద్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పొద్దుటూరి సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు రంజిత్‌రావు, వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గాండ్ల తిరుపతి, వావిలాల రాజు, ఉప సర్పంచులు విజయ్‌కుమార్, రాజశేఖర్, నాయకులు మోరె శ్రీనివాస్, గూళ్ల రమేష్, సయ్యద్ అఫ్జల్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వేడుకలకు సర్పంచుల గైర్హాజరు..

చర్చకు దారితీసిన పరిణామం

అయితే, బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన ప్రస్తుత సర్పంచుల్లో ఒక్కరు కూడా ఈ జన్మదిన వేడుకలకు హాజరుకాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమానికి సర్పంచులు దూరంగా ఉండటంపై పార్టీ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా శంకరపట్నం మండలంలో పార్టీ అంతర్గత విభేదాలు, నాయకుల మధ్య వర్గపోరు కొనసాగుతోందన్న చర్చకు తాజా పరిణామం మరింత ఊతమిచ్చినట్లయింది. పార్టీ ముఖ్య కార్యక్రమాలకు కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు దూరంగా ఉండటం వెనుక అసలు కారణాలేమిటన్న అంశంపై స్థానికంగా చర్చ సాగుతోంది.

నాయకత్వంపై అసంతృప్తేనా?

మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకత్వ సమన్వయం, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధానం వంటి అంశాలపై కొందరు నాయకులు అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం కూడా వినిపిస్తోంది. అయితే సర్పంచుల గైర్హాజరుకు వ్యక్తిగత కారణాలా? లేక పార్టీ అంతర్గత విభేదాలా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది.వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలకు సర్పంచులు దూరంగా ఉండటం కేవలం యాదృచ్ఛికమా? లేక శంకరపట్నం బీఆర్ఎస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలకు సంకేతమా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి. రానున్న రోజుల్లో పార్టీ అధిష్ఠానం ఈ పరిణామాలపై దృష్టి సారించి నాయకుల మధ్య సమన్వయం పెంచుతుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# ప్రకాష్ రాజ్ విలన్ కాదు హీరో..




**జనసైన్యం సిటి**

విద్యార్థుల నిరసనల సమయంలో తీసిన ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఇందులో నటుడు ప్రకాశ్ రాజ్ వర్షాన్ని లెక్కచేయకుండా, చేతిలో భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని విద్యార్థులకు సంఘీభావంగా నిలిచినట్లు చూపిస్తున్నారు. అలాగే టియర్ గ్యాస్, లాఠీచార్జ్ వంటి పరిస్థితులు ఎదురైనా అక్కడి నుంచి వెనక్కి తగ్గలేదని ఈ పోస్టు పేర్కొంటోంది.

ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉంటుంది. అదే విధంగా నిరసన తెలపడం కూడా రాజ్యాంగం కల్పించిన హక్కులలో ఒకటి. ఆ హక్కును వినియోగించుకునే ప్రజలకు మద్దతుగా ఎవరైనా నిలబడితే, వారిని వారి అభిప్రాయాల ఆధారంగా మాత్రమే అంచనా వేయడం సరైన విధానం కాదని కొందరు భావిస్తున్నారు.

ప్రకాశ్ రాజ్ గురించి గత కొన్నేళ్లుగా సామాజిక మాధ్యమాల్లో ఎన్నో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఆయనను తీవ్రంగా విమర్శిస్తారు. మరికొందరు ఆయన తనకు నమ్మకం ఉన్న విషయాల కోసం నిర్భయంగా మాట్లాడే వ్యక్తి అని అభినందిస్తారు. రాజకీయంగా లేదా సామాజికంగా ఆయన అభిప్రాయాలతో ప్రతి ఒక్కరూ ఏకీభవించాల్సిన అవసరం లేదు. కానీ తన నమ్మకాన్ని బహిరంగంగా చెప్పే ధైర్యం ఉందని ఆయన అభిమానులు చెబుతుంటారు.

ఈ వైరల్ చిత్రంలో ప్రత్యేకంగా కనిపించే విషయం ఏమిటంటే, ఆయన చేతిలో భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ఉండటం. భారతదేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే పునాది. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి పౌరుడికి అందించే అత్యున్నత పత్రం అదే. అందుకే రాజ్యాంగాన్ని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అని చాలామంది విశ్వసిస్తారు.

విద్యార్థులు ఏ అంశంపైనా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే సమయంలో దేశవ్యాప్తంగా పెద్ద చర్చలు జరుగుతుంటాయి. అలాంటి సందర్భాల్లో ప్రముఖులు స్పందిస్తే, వారి మాటలు మరింత మందికి చేరుతాయి. కొన్నిసార్లు వారి మద్దతు ప్రశంసలు అందుకుంటుంది. మరికొన్నిసార్లు తీవ్ర విమర్శలకు గురవుతుంది. అయినప్పటికీ, ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమే.

ప్రకాశ్ రాజ్ సినీ నటుడిగా మాత్రమే కాకుండా సామాజిక అంశాలపై తరచూ స్పందించే వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. రైతుల సమస్యలు, విద్య, మానవ హక్కులు, రాజ్యాంగ విలువలు వంటి అనేక అంశాలపై ఆయన గతంలో కూడా తన అభిప్రాయాలను వెల్లడించారు. అందువల్ల ఈ నిరసనలో ఆయన పాల్గొన్నారని వచ్చిన వార్తలు, చిత్రాలు కూడా సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీశాయి.

అయితే ఒక విషయాన్ని మాత్రం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే ప్రతి చిత్రం లేదా ప్రతి సందేశం పూర్తిగా నిజమే అని వెంటనే నిర్ణయించకూడదు. ఒక సంఘటనకు సంబంధించిన వివరాలు, సందర్భం, తేదీ, అధికారిక సమాచారం వంటి అంశాలను కూడా పరిశీలించడం అవసరం. ఒకే ఫోటోను వేర్వేరు సందర్భాల్లో ఉపయోగించే ఘటనలు కూడా గతంలో ఎన్నో జరిగాయి.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు. భిన్నమైన అభిప్రాయాలను గౌరవించడం కూడా ప్రజాస్వామ్య సంస్కృతిలో ముఖ్యమైన భాగం. ఒక వ్యక్తి అభిప్రాయంతో మనం ఏకీభవించకపోవచ్చు. కానీ ఆయనకు తన అభిప్రాయం చెప్పే హక్కు ఉందనే విషయాన్ని గౌరవించడం ప్రజాస్వామ్య విలువ.

విద్యార్థులు దేశ భవిష్యత్తు. వారి సమస్యలను వినడం, చర్చించడం, శాంతియుత మార్గాల్లో పరిష్కారం వెతకడం సమాజంలోని ప్రతి వర్గం బాధ్యత. అదే సమయంలో నిరసనలు కూడా శాంతియుతంగా జరగడం, చట్టాన్ని గౌరవించడం అంతే ముఖ్యం.ప్రకాశ్ రాజ్‌ను కొందరు హీరోగా చూస్తారు, మరికొందరు విమర్శిస్తారు. అది వ్యక్తిగత అభిప్రాయం. కానీ ఒక వ్యక్తిని పూర్తిగా మంచి లేదా పూర్తిగా చెడ్డవాడిగా చిత్రీకరించడం కంటే, ఆయన చేసిన ప్రతి చర్యను విడివిడిగా పరిశీలించి అభిప్రాయం ఏర్పరచుకోవడం మరింత సమతుల్యమైన విధానం.చివరగా చెప్పాలంటే, ప్రజాస్వామ్య బలం మన భిన్నాభిప్రాయాల్లోనే ఉంటుంది. చర్చలు, విమర్శలు, మద్దతు--ఇవన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమే. అయితే అవి పరస్పర గౌరవంతో, నిజమైన సమాచారంతో సాగితేనే సమాజానికి ఉపయోగపడతాయి."ఒక వ్యక్తిని హీరోగా లేదా విలన్‌గా నిర్ణయించే ముందు, అతని చర్యల వెనుక ఉన్న సందర్భాన్ని తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రజాస్వామ్యంలో భిన్న స్వరాలు వినిపించడం బలహీనత కాదు-అదే ప్రజాస్వామ్య బలం."

# భరతజాతి స్ఫూర్తి చిహ్నం మన త్రివర్ణ పతాకం




**జనసైన్యం సిటి**

సువిశాల భరతజాతికి నిరంతరం ప్రేరణను నింపే అద్వితీయ స్ఫూర్తి చిహ్నంగా మన త్రివర్ణ జాతీయ పతాకం నిలుస్తుందని లయన్ జిల్లా గవర్నర్ మోర భద్రేశం అన్నారు. ఈ రోజు లయన్ జిల్లా 320జి నేతృత్వంలో ఘనంగా నిర్వహించిన జాతీయ పతాక ఆమోద దినోత్సవం ర్యాలీని ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకంలోకి కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, హరిత వర్ణం సమృద్ధికి సూచికగా నిలుస్తూ అశోక చక్రంలోని 24 స్పోక్స్ 24/7 గంటల శ్రమ దానానికి గుర్తుగా మనల్ని తట్టి లేపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోకి భాగంగా బస్‌స్టాండ్ నుండి టవర్ సర్కిల్ వరకు జాతీయ పతాకాలు చేతబూని ర్యాలీగా నినాదాలు మిన్నంటే విధంగా చేస్తూ దేశభక్తిని ప్రదర్శించారు. కార్యక్రమంలో పిడిజి లయన్ చిదుర సురేశ్ మాట్లాడుతూ జాతీయ పతాక ఆమోద దినోత్సవంలో అధిక సంఖ్యలో లయన్ సభ్యులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను బారత రాజ్యాంగ సభ 22 జూలై 1947 రోజున ఆమోదించిన శుభ సందర్భంగా ప్రతి ఏటా భారతదేశవ్యాప్తంగా ఊరు వాడల్లో జాతీయ జెండాలు చేతబూని ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిజీలు లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి, లయన్ కొండా వేణుమూర్తి, కో-చైర్మన్ లయన్ ఇనుగుర్తి రమేష్, డిసిఎస్ లయన్ ఒల్లాల కృష్ణ హరి, డిడిసి కొల్లూరి ఆనందం, ఆర్‌సిలి లయన్ ఆర్ఎస్‌పి రెడ్డి, లయన్ బి. సరళ, జెడ్‌సిలు, మైక్రో క్యాబినెట్ సభ్యులు లయన్ మతీన్, 16 క్లబ్బుల సీనియర్ నాయకులు, 150 మంది లయన్స్ పాల్గొని జెండా పండుగ విజయవంతం కావడానికి తోడ్పాటు అందించారు. బస్‌స్టాండ్ వద్ద ప్రారంభమైన జెండా ర్యాలీ టవర్ సర్క్ వరకు కొనసాగింది. టవర్ వద్ద ఉదయం 9 గంటలకు ప్రసారం అవుతున్న జాతీయ గీతాలాపనలో లయన్స్ తమ గళాలు కలిపి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టవర్ సర్కిల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమానికి వన్నె తెచ్చారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం




# ఘనంగా బోయిన్ పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ గారి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల. హరి శంకర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తూ అభివృద్ధి బాటలో నడిపించిన వినోద్ కుమార్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆశించారు. కరీంనగర్ పట్టణం స్మార్ట్ సిటీ జాబితాలో లేకున్నా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి స్మార్ట్ సిటీ సాధించారని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి దీటుగా కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి నగరాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేన మధు మరియు కార్పొరేటర్లు, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, వాల రమణారావు, ఐలేందర్ యాదవ్, అజిత్ రావు, సదానంద చారి, జెడ్పి మాజీ కో ఆప్షన్ మెంబర్ జమీలుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర ప్రెసిడెంట్ సౌకత్ అలీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు నగర యూత్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ మాజీ ఉపసర్పంచ్ సంపత్ రావు డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలైన యువకులు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన యువకులు పుప్పాల వెంకటేష్, పొన్నం గణేష్ మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేశారు. సంగెం గ్రామానికి చెందిన రజిత అనే మహిళకు అత్యవసర శస్త్రచికిత్స కోసం రెండు యూనిట్ల రక్తం అవసరమవడంతో సమాచారం అందుకున్న యువకులు వెంటనే స్పందించి జగిత్యాల జిల్లా కేంద్రంలోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ఇద్దరు యువకులు ఒక్కో యూనిట్ రక్తం అందించి రోగికి అండగా నిలిచారు. వారి సహకారంతో సకాలంలో రక్తం అందడంతో రోగి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చుని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.

# జూలై 24న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్



**జనసైన్యం సిటి**

నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వరుస వైఫల్యాలు, పేపర్ లీకేజీలు, అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక (AISF, SFI ,NSUI, PDSU, AIFDS, AISB, AIPSU) తెలంగాణ రాష్ట్ర కమిటీలు జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌ను విజయవంతం చేయడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, మేధావులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి.

ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ (AISF), టి. నాగరాజు (SFI), వెంకట్ స్వామి (NSUI), పల్లె మురళి (AIFDS) పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన వరుస వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (N T A) ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసు దాడులపై స్వతంత్ర, సమగ్ర, పారదర్శక విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను మరింత కేంద్రీకరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యా వ్యవస్థ స్వయం ప్రతిపత్తికి భంగం కలిగించే ఎదీూా బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో SFI రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, AISF హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అనిల్, పిడిఎస్యు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

**కలెక్టర్ చిత్రా మిశ్రా**




**జనసైన్యం సిటి**

మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాల వారీగా ప్రాజెక్టుల పరిధిలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు.

నెలవారి ప్లాన్ తో పాటు ఏడాది పాటు చేసే కార్యక్రమాలను రూపొందించాలని వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. విద్యాసంస్థలు, దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించి తనిఖీలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. డీఈవో చైతన్య జైనీ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నిరోధక క్లబ్బులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెంట్ నాగేశ్వరరావు తెలిపారు. డీడబ్ల్యుఓ సరస్వతి మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో వాలంటీర్ల సహాయంతో తరచుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంపిటేటివ్ స్పెషల్ సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకావిష్కరణ




**జనసైన్యం సిటి**

తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ ప్రచురించిన "కాంపిటేటివ్ స్పెషల్ సైన్స్ అండ్ టెక్నాలజీ" గ్రంథాన్ని శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు.

ఈ పుస్తకాన్ని డా. పడాల తిరుపతి, ఎం.ఎస్సి., ఎం.ఏ. (సైకాలజీ), ఎం.ఎడ్., పీహెచ్.డి., పీజీడీజీసీ, ఏపీ సెట్, యూజీసీ నెట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, వృక్షశాస్త్ర విభాగం, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్, మరియు శ్రీ అడె సత్యనారాయణ, ఎం.ఎస్సి. (గణితం, భౌతిక శాస్త్రం, సైకాలజీ), ఎం.ఏ. (ఇంగ్లీష్), బి.ఎడ్., ప్రధానోపాధ్యాయులు, ఏకేఎస్ పాఠశాల,ఏకేఎస్ గ్లోబల్ టీచర్ అవార్డ్, సంయుక్తంగా రచించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశం ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్ని ప్రధాన పోటీ పరీక్షల్లో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందని పేర్కొన్నారు. ఈ గ్రంథంలో భారతదేశం మరియు ప్రపంచంలోని తాజా శాస్త్ర--సాంకేతిక పరిణామాలు, అంతరిక్ష పరిశోధనలు, జీవశాస్త్రం, పర్యావరణం, సమాచార సాంకేతికత, ఆరోగ్యం, శక్తి వనరులు, వ్యవసాయ సాంకేతికత, నోబెల్ బహుమతులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, సమకాలీన శాస్త్రీయ సంఘటనలు వంటి అనేక అంశాలను పోటీ పరీక్షలకు అనుగుణంగా ప్రశ్నోత్తర రూపంలో సులభమైన భాషలో పొందుపరిచారని తెలిపారు. గ్రూప్స్, యూపీఎస్సీ, టీఎస్పీఎస్సీ, ఏపీపీఎస్సీ, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్సీ, పోలీస్ నియామకాలు, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు.

కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. రామకృష్ణ మాట్లాడుతూ, నాణ్యమైన అధ్యయన సామగ్రిని విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రచయితలు రూపొందించిన ఈ గ్రంథం పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు ఒక సమగ్ర మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు.

టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సురేందర్ రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఽ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య టి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ గ్రంథం శాస్త్రీయ అంశాలను సరళమైన శైలిలో, తాజా సమాచారంతో సమగ్రంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ ఈ మనోహర్, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజయ్య, ఐక్యసీ కోఆర్డినేటర్, డాక్టర్ హర్జోత్ కౌర్, డాక్టర్ మీసాల మల్లారెడ్డి, డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ తాహీర్ హుస్సేన్, శ్రీమతి కందుకూరి కళాజ్యోతి, డా.బుంగ తిరుపతి, శ్రీమతి అసంపల్లి సరూప రాణి, మహమ్మద్ తాజుద్దీన్ , వివిధ విభాగాల విభాగాధిపతులు ,అధ్యాపకులు,పరిశోధకులు, యూజీ మరియు పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రచయితలను అభినందించారు.

# యువత గొంతును అణచి వేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఎదురొడ్డి నిలిచిన ఉద్యమం



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకులు, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత లేకపోవడం, విద్యార్థుల ఆత్మహత్యలు, నిరుద్యోగ యువతలో పెరుగుతున్న ఆవేదన వంటి పరిణామాల నేపథ్యంలో అభిజీత్ దిప్కే నాయకత్వంలో "కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)" అనే యువజన ఉద్యమం ఆవిర్భవించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యల నేపథ్యంలో అవమానకరంగా వినిపించిన "కాక్రోచ్" అనే పదాన్నే ఉద్యమానికి గుర్తింపుగా స్వీకరించి, దానిని నిరసనకు చిహ్నంగా మార్చిన ఈ యువత, విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం, పరీక్షల పారదర్శకత, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, జాతీయ పరీక్షా వ్యవస్థలో సమూల సంస్కరణలు వంటి ప్రధాన డిమాండ్లతో జంతర్‌మంతర్‌లో ఉద్యమాన్ని ప్రారంభించింది.

ఉద్యమం మొదట కొద్దిమంది విద్యార్థులతో ప్రారంభమైనా, కొద్ది రోజుల్లోనే అది దేశవ్యాప్తంగా యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌరసమాజ సంస్థలు, రైతు సంఘాలు, విద్యావేత్తల మద్దతు పొందింది. లడఖ్‌కు చెందిన పర్యావరణవేత్త, విద్యావేత్త సోనం వాంగ్‌చుక్ జూన్ చివర్లో జంతర్‌మంతర్‌కు చేరుకొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించడం ఉద్యమానికి నైతిక బలాన్ని ఇచ్చింది. "ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన మాత్రమే మిగిలిన మార్గం" అని ఆయన ప్రకటించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించినప్పటికీ ఆయన 21 రోజుల నిరాహారదీక్ష ను విరమించకపోవడంతో ఢిల్లీ పోలీసులు ఆయనను బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఆయన కుటుంబ సభ్యులు, ముఖ్యంగా భార్య, వైద్య నిర్ణయం తమ సమ్మతి లేకుండా తీసుకున్నారని అభ్యంతరం వ్యక్తం చేసినట్లు పలు వార్తా కథనాలు పేర్కొన్నాయి. అనంతరం ఆవేదనతో తక్షణం అభిజీత్ దిప్కే కూడా నిరాహార దీక్ష ప్రారంభించి, తరువాత వాంగ్‌చుక్ విజ్ఞప్తితో దీక్ష విరమించి ఉద్యమానికి నాయకత్వం వహించారు.

ఈ ఉద్యమానికి సినిమా రంగం నుంచి సోనూ సూద్, ప్రకాశ్ రాజ్,షబ్నాహష్మీ దియా మీర్జా, వీర్ దాస్, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా దేశ్‌ముఖ్, సోహా అలీ ఖాన్, అదితి రావు హైదరి, రోహిత్ సరాఫ్ తదితరులు సంఘీభావం తెలిపారు. సోషల్ మీడియా ప్రభావశీలులు, కళాకారులు, విద్యావేత్తలు కూడా మద్దతు ప్రకటించారు.

రాజకీయంగా ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (ఉద్ధవ్), తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్జేడీ వంటి పలు ప్రతిపక్ష పార్టీలు ఉద్యమానికి బహిరంగ మద్దతు ప్రకటించాయి. మనీష్ సిసోడియా, చంద్రశేఖర్ ఆజాద్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్ తదితరులు జంతర్‌మంతర్‌కు వెళ్లి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ అధికారికంగా ప్రారంభంలో దూరంగా





ఉన్నప్పటికీ, తరువాత రాహుల్ గాంధీ సహా పలువురు నాయకులు కూడా ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు.

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా "సంసద్ చలో" పిలుపునిచ్చిన ఉద్యమకారులను పోలీసులు అనేక ప్రాంతాల్లో అడ్డుకున్నారు. ఢిల్లీ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పలుచోట్ల లాఠీచార్జి, బాష్పవాయువు ప్రయోగించినట్లు, వందలాది మందిని బలవంతంగా ఈడ్చుకుంటూ పోలీసు వాహనాల్లోకి ఎక్కించినట్లు దేశీయ, అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనల్లో సుమారు 170--180 మంది గాయపడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. మరోవైపు పోలీసులు రాళ్లదాడి ఆరోపణలు చేయగా, ఉద్యమకారులు వాటిని ఖండిస్తూ పోలీసులే అధిక బలప్రయోగం చేశారని, పోలీసులు ఏర్పాటు చేసిన రాళ్ళు తో నిండిన ట్రక్కులు, దెబ్బతిన్న పాత వాహనాలను అక్కడ ఉంచి ఆందోళన కారుల వల్ల హింస జరిగింది అని పోలీసులు ఆరోపణలు చేయటానికి పోలీసులే ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేశారని వీడియో సాక్షాల ఆధారంగా ఉద్యమకారులు రుజువు చేశారు. ఉద్యమకారులు పోలీసులు చేసిన ప్రతి అరాచకాన్నిహింసను, లాఠీచార్జి,భాష్ప వాయిదాలు ప్రయోగం ఇలా ప్రతి దృశ్యాన్ని వేలాది సెల్ ఫోన్ల ద్వారా ఉద్యమకారులు ప్రతి చిన్న సంఘటనను వీడియోల్లో రికార్డు చేసి పోలీసుల అసత్య, కల్పిత కథనాలను ప్రపంచానికి చాటారు.

ఒక వైపు ఉద్యమ ప్రతినిధులతో కేంద్ర మంత్రి జె.పి. నడ్డా చర్చలు జరిపి వినతిపత్రం స్వీకరించినప్పటికీ, ఉద్యమం ప్రధానంగా కోరిన హామీలపై స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని ఉద్యమ నాయకులు ప్రకటించారు. అందువల్ల ఉద్యమం కొనసాగుతుందని వారు వెల్లడించారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై ప్రత్యేక చర్చ జరపాలని ప్రతిపక్షాలు పదేపదే డిమాండ్ చేశాయి. అయితే ప్రభుత్వం ఆ డిమాండ్‌ను అంగీకరించలేదని, అధికార పక్షం నుంచి సమగ్ర ప్రకటన రాలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. అనంతరం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ నేతృత్వంలో ప్రధానమంత్రి నివాసం వైపు నిరసనకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని తరువాత విడుదల చేశారు. ఈ పరిణామాలు ఉద్యమానికి మరింత రాజకీయ ప్రాధాన్యం తీసుకువచ్చాయి.

ఈ మొత్తం పరిణామాలపై అంతర్జాతీయ మీడియా కూడా ప్రత్యేక దృష్టి సారించింది. రాయిటర్స్, అసోసియేటెడ్ ప్రెస్, ది గార్డియన్ వంటి సంస్థలు ఈ ఉద్యమాన్ని కేవలం పరీక్షల అంశంగా కాకుండా, నిరుద్యోగం, విద్యా వ్యవస్థపై నమ్మకం కోల్పోవడం, ప్రజాస్వామ్య హక్కులు, యువత ఆవేదనకు ప్రతీకగా విశ్లేషించాయి.

శాంతియుత నిరసనకారులపై బలప్రయోగం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా విమర్శించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిపై తీవ్రమైన రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. విమర్శకుల అభిప్రాయం ప్రకారం, శాంతియుతంగా తమ సమస్యలను వినిపిస్తున్న యువతతో నిర్మాణాత్మక సంభాషణ జరపడం కంటే, చట్టవ్యవస్థ పేరుతో ఉద్యమాన్ని అణచివేయడమే ప్రభుత్వ ప్రాధాన్యంగా కనిపించిందని ఆరోపిస్తున్నారు. అదే సమయంలో ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు ఎదుర్కొంటున్న కొన్ని (గోదీ మీడియా) టెలివిజన్ ఛానళ్లు ఉద్యమ ప్రధాన డిమాండ్ల కంటే రాజకీయ కోణానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాయని ప్రత్యర్థులు వ్యాఖ్యానించారు. మరోవైపు, స్వతంత్ర డిజిటల్ మీడియా, అంతర్జాతీయ మీడియా మాత్రం విద్యార్థుల డిమాండ్లు, పోలీసు చర్యలు, ప్రజాస్వామ్య హక్కుల కోణాలను విస్తృతంగా ప్రస్తావించాయి.

ఏ ప్రజాస్వామ్యంలోనైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక స్వేచ్ఛ. ఆ హక్కును వినియోగిస్తున్న యువతతో సంభాషణ జరపడం, వారి డిమాండ్లను పారదర్శకంగా పరిశీలించడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. నిరసనలపై బలప్రయోగం, రాజకీయ ఘర్షణలు తాత్కాలికంగా ఉద్యమాలను అణచివేయవచ్చేమోగానీ, అసలు సమస్యలను పరిష్కరించలేవు.

జంతర్‌మంతర్‌లో ప్రారంభమైన ఈ ఉద్యమం చివరికి భారత యువతలో పెరుగుతున్న అసంతృప్తికి, జవాబుదారీతనం కోరుతున్న కొత్త తరం ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిందనేది ఈ పరిణామాల ప్రధాన సందేశం.భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో ఈ ఉద్యమ ప్రభావం తీవ్రంగా ఉంటుందని , అధికార పార్టీకి ఒక హెచ్చరికగా ఈ ప్రభుత్వ హింసాయుత, అణచివేత ధోరణి ఒక గుణపాఠం నేర్పేలా చేస్తుందని రాజకీయ విశ్లేషకులు, సాధారణ ప్రజలు భావిస్తున్నారు.



## బోయనపెల్లి వినోద్ కుమార్ 67వ జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ముకరాంపూర్ హనుమాన్ టెంపుల్ లో పూజా కార్యక్రమం చేపట్టడం జరిగింది.. అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.. అదే విధంగా బోయినపల్లి వినోద్ కుమార్ గారి నివాసం ముందు విద్యార్థులతో కలిసి 67 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.. మరియు ప్రభుత్వ హాస్పిటల్ లో 300 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా జక్కుల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ బోయిన్పల్లి వినోద్ కుమార్ గారు తెలంగాణ ఏర్పాటు కోసం 32 పార్టీలను ఒప్పించి వారి నుంచి తెలంగాణకు అనుకూలంగా లేఖలను తీసుకోవడం జరిగింది..వచ్చిన తెలంగాణలో కరీంనగర్ ఎంపీగా 2014లో గెలిచిన తర్వాత కరీంనగర్ కి ఎలిజిబులిటీ లేకున్నా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకువచ్చి 1000కోట్లతో కరీంనగర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు.. అదేవిధంగా కొత్తపెల్లి టు మనోహరాబాద్ రైల్వే సాధించి పెట్టిన ఘనుడు కరీంనగర్ కి నాలుగు జాతీయ రహదారులు శాంక్షన్ చేయించి పట్టు వదలని విక్రమార్కుడు.. బోయినపల్లి వినోద్ కుమార్ గారు దేశంలోనే అత్యధికంగా పార్లమెంట్ సమావేశంలో మాట్లాడిన నెంబర్ వన్ వ్యక్తి బోయినపల్లి వినోద్ కుమార్ గారు జన్మదినం చేసుకోవడం మా అందరికీ అదృష్టంగా భావిస్తున్నామని మాలాంటి వాళ్ల అందరికి ఆదర్శ నాయకుడు వినోద్ కుమార్ గారని..ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాం.. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ , బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు ద్యావ మధుసూదన్ రెడ్డి సాయి కృష్ణ,ప్రవీణ్.తదితరులు పాల్గొన్నారు.

## రహీం ఖాన్ పేట గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**జనసైన్యం సిటి**

ప్రతి సంవత్సరం ఆషాడమాసా ఆరంభంలో పాడిపంటలు పండాలని వర్షాలు కురవాలని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనం వండి బైండ్ల జామడిక డప్పులతో బోనాలు ఊరేగింపు చేస్తూ గ్రామ దేవతలకు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్త్ రఫ్ చేయాలి

**జనసైన్యం సిటి**

బిజెపి పాలనపై నిరసిస్తూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నా చేస్తున్న దేశ విద్యార్థుల మీద ఢిల్లీ పోలీసుల దాడిని ఖండిస్తూ హన్మకొండలో అదాలత్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద బుధవారం న్యాయవాదులు నిరసన చేసారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బైరపాక జయాకర్, పులిసత్యనారాయణ, సాయిని నరేందర్, గంధం శివ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, వలీ ఉల్లా కాద్రీ మాట్లాడారు. మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శాంతియుత నిరసన చేస్తే మోడీ ప్రభుత్వం పోలీసులతో విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. నీట్ పేపర్ లేకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ మాట్లాడుతూ గత నెల రోజులుగా పోరాడుతున్న విద్యార్థులను తీవ్రవాదులుగా, దేశ ద్రోహులుగా ముద్రవేసి దారుణంగా దాడులు చేయడం సహించరాని నేరమని అన్నారు. దేశంలోని న్యాయవాదులంతా విద్యార్థులకు మద్దతుగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని, విద్యాశాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలని గంధం శివ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్, నిరసన చేస్తున్న విద్యార్థులతో బేషరతుగా నరేంద్ర మోడీ, అమితాషాలు చర్చలు జరపాలని, పరీక్ష పత్రాల లీకుకు బాధ్యత వహించి ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకే మెడికల్ సీట్ల భర్తీ హక్కులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర పెత్తనం వల్లనే పేపర్లు లేకులు అయి విద్యార్థుల భవిషత్తుతో చలగాటం ఆడుతున్నారని అన్నారు. పేపర్ లీక్ కు బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి, విద్యార్థులపై దాడికి బాధ్యతగా నరేంద్ర మోడీ, అమిత్ షా లు రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాన్ని వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ జిలుకర శ్రీనివాస్ సమన్వయం చేయగా, న్యాయవాదులు వలీ ఉల్లా ఖాద్రీ, కూనూరు రంజిత్ గౌడ్, ఇజ్జగిరి సురేష్, పెండ్యాల అనిల్ కుమార్, సన్నీ, గోదా బిక్షపతి, ఎగ్గడి సుందర్ రామ్, సాయి పవన్, బి ఎస్ పాణి, రాజబాపు, యోగీ రావణ్, బరుపటి వినయ్ కుమార్, డాక్టర్ కొంగ వీరాస్వామి, కుమార్, యుగేందర్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలపై 27న ఛలో పార్లమెంట్



**జనసైన్యం సిటి**

కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,
జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. పాండురంగారవు, పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ యూజీ పేపర్ లింక్ తో మోడీ ప్రభుత్వానికి మూడింది



**జనసైన్యం సిటి**

ప్రతి ఏటా నిర్వహించే నీట్ యూజీ పరీక్ష పత్రం లీకేజీతో కేంద్రంలో ని మోడీ ప్రభుత్వానికి మూడిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (N T A) దేశ వ్యాప్తంగా ప్రతి యేటా నిర్వహించే నిట్ పరీక్ష కు సుమారుగా20 లక్షలకు పైగా మందికి పైగా విద్యార్థులు హాజరు అవుతారని తెలిపారు.
ఈఏడాది నీట్ యూజీ పరీక్షలకు 22 లక్షల, 79వేల 743మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావడానికి రిజిస్టేషన్ చేసుకున్నారని,19 లక్షల 99వేల,895 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుంచి 73,084 మంది విద్యార్థులు హాజరు అయ్యారని పరీక్ష పత్రం లీకేజీ వలన ఇప్పటి వరకు 12మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.
లక్షల మంది విద్యార్థుల భవిష్యత్.. వారి తల్లిదండ్రుల కళలను సహకారం చేసుకునే ఈపరీక్షను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్రం ప్రభుత్వంపై ఉందని
కాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరీక్షను పారదర్శకంగా నిర్వహించానికి ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరీక్ష ప్రశ్న పత్రాలు పల్లి, బాఠాణీ అమ్మినట్లు ప్రశ్న పత్రాలను అమ్ముకున్నారని మంత్రి అడ్లూరి అన్నారు.
సోషల్ మీడియా మరియు టెలిగ్రామ్ ద్వారా లీక్ అయిన ప్రశ్నలు పిడిఎఫ్ (ఫ్రాణఖీ) రూపంలో టెలిగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు విక్రయించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఆధారాలు సేకరించిందని మంత్రి అడ్లూరి అన్నారు.
నీట్ యూజీ ప్రశ్నపత్రాల రూపకల్పన, అనువాద ప్రక్రియ మరియు పరీక్షా ప్యానెల్‌లోని సబ్జెక్ట్ నిపుణులు/కోచింగ్ నిర్వాహకులు ఈ లీకేజీలో కీలక పాత్ర పోషించినట్లు బీజేపీ జేబు సంస్థగా చెప్పుకునే సీబీఐ దర్యాప్తులో తేల్చిందని
ఢిల్లీ, జైపూర్, పుణే, లాతూర్, గురుగ్రామ్ తదితర ప్రాంతాల్లో లెక్చరర్లు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు మరియు దళారులను సీబీఐ అరెస్ట్ చేసింది నిజం కదా అని మంత్రి ప్రశ్నించారు.సీబీఐ దర్యాప్తులో పరీక్ష పత్రం లీక్ అయినట్లు తెలిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీట్, యూజీ పరీక్ష పత్రం లీక్ కావడంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని మంత్రి అన్నారు.
దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్-యూజీ (NEET-UG) ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత ఎందుకు రాజీనామా చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. ప్రశ్న పత్రం లీకేజీపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చేపడితే కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యార్థులపై లాఠీలు విరగకొడుతుందని నీట్ యూజీ పరీక్ష పత్రాల లీకేజీ పై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ మిత్ర పక్షాలు పట్టు పట్టినప్పటికీ ఎందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని మంత్రి ప్రశ్నించారు.గడిచిన రెండు రోజులుగా పార్లమెంట్ ను వాయిదా వేశారు తప్ప కేంద్ర ప్రభుత్వం చర్చకు మాత్రం అంగీకరించడం లేదని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు ఆధారాలు చూపించి అరెస్టులు చేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు రాజీనామా చేయడం లేదని ఆయన అన్నారు.ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు చేసిన ధర్నా సందర్భంగా ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వం లాఠీ చార్జి చేయడానికి బాధ్యత వహిస్తూ ప్రధానం ప్రధానమంత్రి మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా నిర్వహించిందని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రధానమంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తున్న ప్రతిపక్షాలపై ప్రభుత్వం దాడులు చేయడంతో రాహుల్ గాంధీ గాయపడ్డారని మంత్రి తెలిపారు.బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గలమెత్తుతున్న రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కావాలని దాడి చేసింది.ఏవత్సరాల తరబడి కష్టపడి చదివే విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవస్థ నాశనం చేస్తోంది. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల కడుపుకోత ఏలా తీరేది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు చెప్పాలని అన్నారు.ఎన్టీఏ పరీక్ష విధానాల్లో పారదర్శకత తెచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి పార్లమెంటులో పరీక్ష పత్రాల లీకేజీపై చర్చకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ‘బొద్దింకల’పై విరిగిన లాఠీలు!
















## భూసేకరణ పనులు వేగవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**జనసైన్యం సిటి**

జిల్లాలో చేపట్టిన కీలక సాగునీటి, రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం,నేషనల్ హైవేస్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర భూసేకరణ పూర్తయింది, ఎంత పెండింగ్‌లో ఉంది, ఎదురవుతున్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్--జగిత్యాల ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత సేకరించారు., ఇంకా ఎంత మిగిలి ఉంది, పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని వివరాలు తెలుసుకున్నారు. అలాగే కొత్తపల్లి--మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ, రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్‌ఓబీలు) నిర్మాణానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రభావిత రైతులకు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే సర్వే చేపట్టి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేసి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) వంటి అంశాలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందించి, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొలంగూర్ కోటను తక్షణమే రాష్ట్ర పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిన్నమల్ల చైతన్య ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శంకరపట్నం మండలంలోని 27 గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా ఉండటం బాధాకరమని అన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి తాగునీరు, సాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు.చారిత్రక ప్రాధాన్యం కలిగిన మొలంగూర్ కోటను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొలంగూర్ కోట తెలంగాణ చారిత్రక వారసత్వానికి ప్రతీక అని, దీనిని అభివృద్ధి చేస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కోటకు మెరుగైన రహదారి, తాగునీరు, విద్యుత్, భద్రత, పర్యాటక వసతులు కల్పించి రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమ సమయంలో శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్‌గా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన విద్యార్థి నాయకుడిగా తనకు తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని, ప్రజలందరూ తనకు అండగా ఉండాలని కోరారు.ప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ, వాటి పరిష్కారం కోసం పోరాడే పార్టీ తెలంగాణ రక్షణ సేన పార్టీయేనని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, మండల నాయకులు జయపాల్ రెడ్డి, సల్మక్క అతహర్, కొలిపాక గౌతమి, బండ అశోక్, రాజశేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి గురైన బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పిన యాదగిరి సునీల్ రావు



**జనసైన్యం సిటి**

నిన్న రాత్రి కరీంనగర్ నగరంలోని భగత్ నగర్‌లో ఒక తీవ్రమైన దుర్ఘటన చోటుచేసుకుంది. దొంగలు భగత్ నగర్ లోని భగత్ సింగ్ విగ్రహం చౌరస్తా వద్దగల ఒక ఇంట్లో చొరబడి కుటుంబ సభ్యులను బంధించి దోపిడీకి పాల్పడ్డారు. విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ (మాజీ మేయర్) యాదగిరి సునీల్ రావు బుధవారం దోపిడీ జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. ఇంట్లో ముగ్గురు మహిళలు, ఒక పెద్ద మనిషి మాత్రమే ఉన్న సందర్భాన్ని చూసి దొంగలు రెచ్చిపోయి, ఆ పెద్ద మనిషి అజ్మత్ అలీ అలియాస్ మున్నాభాయ్, మహిళను ఒకరిని బంధించి భయాందోళనలకు గురిచేశారు. మహిళ నోట్లో గుడ్డలు కుక్కి ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసి, బీరువాలు పగలగొట్టి బంగారం, నగదును దోచుకెళ్లారని అన్నారు.బాధితులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు 50 తులాల బంగారం అపహరణకు గురైందని అలాగే, చిట్టీల ద్వారా వచ్చిన సుమారు రూ. 20 లక్షల నగదును కూడా దొంగలు ఎత్తుకెళ్లారని వివరించారు.ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించి.. ఆయన వెంటనే కరీంనగర్ సీపీ గారితో ఫోన్‌లో మాట్లాడారని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకునే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కరీంనగర్ సీపీ కూడా స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, పరిస్థితిని సమీక్షించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ఈ కేసుపై లోతైన విచారణ ప్రారంభించిందని చెప్పారు. దొంగలను కచ్చితంగా పట్టుకుని, ప్రజల సొత్తును రికవరీ చేస్తారన్న పూర్తి విశ్వాసం మాకు ఉందని అన్నారు. ఇలాంటి ఘటనల వల్ల ప్రజల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టి, వారిలో నమ్మకాన్ని, భద్రతా భావాన్ని కలిగించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు ఆ దిశగా పనిచేయాలని తెలియజేశారు.



నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఇప్పటికే కొన్ని ప్రాంతాలకు చేరుకున్నారని సమాచారం ఉంది. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు. దొంగలు మాట్లాడిన భాష, వారి ప్రవర్తన ఆధారంగా వారు ఇతర రాష్ట్రాలకు చెందిన వారా? లేక స్థానికులతో వారికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోందని, రాబోయే ఒకటి, రెండు రోజుల్లోనే పోలీసులు ఈ కేసును పూర్తి స్థాయిలో ఛేదించి, బాధితులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి రేణుక- శ్రీనివాస్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత




కలెక్టర్ చిత్రా మిశ్రా

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని.. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్‌అండ్ బీ అధికారులు, ఆర్టీసీ, ఎన్ హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.రోడ్డు భద్రత కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నిలిచే రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి.. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. వాహనదారులకు తెలిసేలా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు.

నగరంలో లైటింగ్ వ్యవస్థ మెరుగుపరచాలి

కరీంనగర్ నగరపాలక పరిధిలో ప్రధాన రహదారులపై లైటింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు.

విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

ప్రజలకు,వాహనదారులకు సైతం రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు నిఘా, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు , సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఎన్ఫోర్స్మెంట్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ ప్రక్రియ మొత్తం 60 రోజుల్లో పూర్తి కావాలని ఆదేశించారు.

15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జాతీయ రహదారిపై ప్రయాణించే వారి కోసం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1033 గురించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడంతోనే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత నెల కంటే ఈసారి రోడ్డు ప్రమాదాలు తగ్గాయని.. హిట్ అండ్ రన్, ఈ చలాన్ కేసుల గురించి వివరించారు.

వర్షాకాలంలో వాహనాల మెయింటెనెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని వాహనదారులకు సీపీ సూచించారు.

ఈ సందర్భంగా బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ బొమ్మ-పద్మా నగర్ జంక్షన్, నీరు నిలిచే, ప్రమాదాలు జరిగే ప్రాంతాల గురించి చర్చించారు. పలు ప్రమాదాల కేసులు వివరించారు. అంతకుముందు కరీంనగర్- వరంగల్ జాతీయ రహదారి పనుల గురించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వివరించారు. సుమారు 95 శాతం వరకు పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.